# BLUE PRINT

## II PUC TELUGU 2021-22

| క్ర. | Blue Print | | Knowledge | | | | | | Comprehension | | | | | | Appreciation | | | | | Skill | | | | | Total |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| సం. | పద్య భాగం | | 1 | 2 | 3 | 4 | 6 | 9 | 1 | 2 | 3 | 4 | 5 | 9 | 1 | 2 | 3 | 4 | 9 | 1 | 2 | 3 | 4 | 9 | |
| **1** | కపోతోపాఖ్యానం | 5 | 1 | | | 1 | | | | | | 1 | | | | | | | | | | | | | 09 |
| **2.** | ప్రవరుడు | 6 | | | 1 | 1 | | | | | | | | | | | | | | | | | | | 07 |
| **3.** | సీతాపరిత్యాగం | 5 | 1 | | | 1 | | | | | | | | | | | | | | | | | | | 04 |
| **4.** | వీడ్కోలు | 5 | 1 | | | 1 | | | | | | | | | | | | | | | | | | | 05 |
| **5.** | ఎఱుకత | 5 | 1 | | | | | | | | | 1 | | | | | | | | | | | | | 05 |
| **6.** | రాష్ట్రకవి కువెంపు కవితా కుసుమాలు | 4 | 1 | | | | | | | | | | | | | | | | | | | | | | 01 |
| **7.** | హృదయ పరివర్తనం | 5 | | | | | | | | | | 1 | | | | | | | | | | | | | 05 |
| **8.** | పోతన ప్రశంస | 5 | | | 1 | | | | | | | | | | | | | | | | | | | | 03 |
| | **గద్య భాగం** | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| **9.** | సంధి | 5 | 1 | | | | | | | | | | | | | | | 1 | | | | | | | 05 |
| **10.** | దిలీపుడు | 4 | | | | | | | | | | | | | | | | 1 | | | | | | | 04 |
| **11.** | ప్రాచీన సాహిత్యంలో హాస్యం | 4 | 1 | | | | | | | | | | | | | | | | | | | | | 0 | 04 |
| **12.** | కమనీయ కర్ణాటకం | 5 | | | | | | | | | | | | | | | | 1 | | | | | | | 04 |
| **13.** | చీమతల్లి విశ్వాసం | 4 | 1 | | | | | | | | | | | | | | | | | | | | | | 01 |
| **14.** | సి.వి. రామన్ | 5 | | | | | | | | | | | | | | | 1 | | | | | | | | 03 |
| **15.** | కనకదాసు | 4 | 1 | | | | | | | | | | | | | | | | | | | | | | 01 |
| **16.** | ఉగాది | 4 | 1 | | | | | | | | | | | | | | | | | | | | | | 01 |
| **17.** | తప్పెవరిది (నాటకం) | 10 | | | 1 | | | | | | | | | 1 | | | | | 1 | | | 1 | | | 33 |
| **18.** | వ్యాసాలు | 5 | | | | | | | | | | | | 1 | | | | | | | | | | 1 | 27 |
| **19.** | సంక్షిప్తీకరణ | 5 | | | | | | | | | | | 1 | | | | | | | | | | | | 05 |
| **20.** | అనువాదం | 5 | | | | | 1 | | | | | | | | | | | | | | | | | | 06 |
| **21.** | వ్యాకరణం | 10 | 2 | 2 | | | | | | | | 1 | | | 1 | 1 | | | | 2 | 2 | | 1 | | 26 |
| **22.** | అభ్యాసపుస్తకం | 10 | 2 | 1 | | | | | 2 | | | | | | 1 | 1 | | | | 1 | 1 | | | | 14 |
| | | 120 | 14 | 06 | 09 | 16 | 06 | 18 | 03 | 04 | 03 | 16 | 05 | 18 | 02 | 04 | 03 | 12 | 09 | 03 | 06 | 03 | 04 | 09 | |
| | | | | | 69 | | | | | | 49 | | | | | | 30 | | | | | 25 | | | 173 |

# MODEL QUESTION PAPER - 1

## SUBJECT : II PUC TELUGU

**TIME: 3 Hr. 15 Mins.** **Max. Marks: 100**

---

**I. క్రింది వానికి సమాధానాలు రాయండి.** **15 × 1 = 15**

1. అల్లసాని పెద్దన బిరుదము __________

   (ఎ) కవి బ్రహ్మ (బి) ఆదికవి

   (సి) సహజపాండిత్యుడు (డి) ఆంధ్రకవితా పితామహుడు

2. సుమిత్రాత్మజుడు అనగా __________

   (ఎ) రాముడు (బి) కృష్ణుడు (సి) భీముడు (డి) లక్ష్మణుడు

3. వృద్ధమాత వయస్సు __________

   (ఎ) 60 (బి) 70 (సి) 80 (డి) 90

4. దిలీపుని భార్య __________

   (ఎ) పద్మావతి (బి) కళావతి (సి) హారిణి (డి) సుదక్షిణాదేవి

5. పండ్లలో రాజయిన పండు ఏది __________

   (ఎ) పనసపండు (బి) అరటిపండు (సి) మామిడిపండు (డి) నారింజపండు

6. తిక్కన కాలము __________

7. శకుంతల తండ్రి __________

8. డబ్బున్న వారికి ఎండాకాలం __________ ఉంటుంది?

9. కనకదాసు జన్మ స్థలము __________

10. మూడు చేపల పేర్లు __________

11. ద్రోణుని అవమానించినదెవరు?

12. శివ సదనమేది?

13. శ్రీనివాసుని పెంపుడు తల్లి ఎవరు?

14. శృంగేరిలోని నది పేరేమి?

15. రామన్ తల్లిదండ్రులెవరు?

**II.** **క్రింది వానికి వ్యతిరేక పదములు రాయండి.** **5 × 1 = 5**

16. సహజం ×

17. వివేకం ×

18. నీతి ×

19. పుణ్యం ×

20. శుభం ×

**III.** **క్రింది వానిలో నాల్గింటికి సమాసం, విగ్రహ వాక్యం రాయండి.** **4 × 1 = 4**

21. రమ్యలత

22. తండ్రిమాట

23. సప్త సముద్రాలు

24. అన్నదమ్ములు

25. ముక్కంటి

26. యథార్థం

**IV.** **క్రింది వానిలో మూడింటిని విడదిసి సంధి పేరు సూత్రం రాయండి.** **3 × 2 = 6**

27. పాపాత్ముడు

28. ప్రియోక్తి

29. దివ్యౌషధము

30. విపదంబుధి

31. అత్యంతము

32. మనశ్శాంతి

**V.** **క్రింది వానిలో రెండింటికి సామెతలను వివరించండి.** **2 × 2 = 4**

33. రాజులసొమ్ము రాళ్ళపాలు.

34. కోటి విద్యలు కూటి కొరకే.

35. పిట్టకొంచెం కూత ఘనం.

36. గతిలేనమ్మకు గంజేపానకం.

**VI. క్రింది వానిలో మూడింటికి సందర్భ సహిత వాఖ్యలు రాయండి.** **3 × 3 = 9**

37. చూచితి సమస్తాశావకాశంబులన్.
38. ఎచట నేర్చితివొగదా ఇట్టివిద్య.
39. వీడా నాకొక కొడుకు.
40. పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది.
41. ఆహార సమస్యను నాటకాలయ్యా పరిష్కారం చేసేది.
42. మనం బ్రతుకుతున్నామన్నది అబద్ధం.

**VII. క్రింది పద్యాలలో ఒకదానిని పారభంగము లేకుండా పూరించండి.** **1 × 4 = 4**

43. కేదారేశు భజించితిన్ ............................. సమస్తా శావకాశంబులన్.
44. అల్లనమ్రొక్కి కాళ్ళవడకాడ ............................. లక్ష్మణుడేగె వయ్యడన్.

**VIII. క్రింది పద్యాలలో ఒకదానికి భావము రాయండి.** **1 × 4 = 4**

45. అనవుడువాడు గువ్వహృదయం బలరందన యంగకంబుల
యనలశిఖాకలాపమున నల్లనయల్లనకాచి శీతబా
ధను ముడుగంగ జేయగ బదంపడి యాకలిసాలందోచె దో
చిన నెటి గించెగువ్వకది నేయుపాయము లేక యాత్మలోన్.

46. భావోత్పన్న సమానరూపులను నా బంగారపు గొండలన్
హేవాకాబ్దుల బొట్టబెట్టికొని నన్నేడ్డించుచున్నావిటుల్
నీ వాల్లభ్యము భూప్రజాళికి సుఖానీకంబు జేకూర్పనా?
జీవోపద్రవకారి సంగరములన్ సృష్టించి చంపింపనా?

**IX. క్రింది వానిలో రెండింటికి సమాధానాలు రాయండి.** **3 × 4 = 12**

47. పావురము తనప్రియురాలికై ఎట్లువగచెను?
48. శకుంతల పితృవియోగాకులతను వర్ణించండి.
49. ఎఱుకత వేషాన్ని వర్ణించండి!
50. పిల్లి చెప్పిన నీతి వాక్యములేవి?
51. మైసూరులో చూడదగిన స్థలాలేవి!

**X. క్రింది పద్యపాదమునకు గణవిభజన చేసి యతివి గుర్తించి ఏ పద్యపాదమో తెల్పండి.** **1 × 4 = 4**

52. 'భూజనుల బాంధవుల లెస్సప్రోవుమనుము'

**XI.** **క్రింది వానిలోని అలంకారాన్ని వివరించండి.** **1 × 4 = 4**

53. అయ్యనిమిషనది రత్నాకరమునకేగెడు భంగి గదలిపోవుచు నెదురన్'

**XII.** **దీనిని సంక్షిప్తీ కరించండి.** **1 × 5 = 5**

54. ఉగ్గుపాలతో తల్లి నేర్పిన విమల గాంధర్వ సంగీతం అన్నమయ్యవంట బట్టింది. చిన్నప్పటినుండి స్వంతంగా పాటలు కట్టి పాడుకునేవాడు. అతడు ఆడిన మాటెల్లా అమృత కావ్యమై, పాడిన పాటెల్లా ఏరమగానమైంది. వేంకటపతి మీద వింత వింత సంకీర్తనలు ఆకుర్రవాడు పాడసాగాడు. వేదం చెప్పకునే బ్రాహ్మణ కుటుంబంలో కూనిరాగాలు తీస్తూ పాటలు పాడటం అందులోనూ తెలుగు పాటలు స్వయంగా కట్టిపాడటం. ఎబ్బేట్టుగావుంది కాబోలు బంధువులు ఈ సడించేవారు. అన్నమయ్యకు అందరూ పనులు చప్పేవారే. ఎవరేపని చెప్పినా చేసుకుంటూ పోయేవాడు ఇంత అణకువగా ఉన్నా వదినగారు అతన్ని రాచిరంపాన పెట్టేది. పశువులకు గడ్డి కోసుకు రమ్మని పంపెది. ఒకనాడు అన్నమయ్య గడ్డికోస్తున్నాడు. క్రిందినున్న గడ్డి కోస్తున్నప్పుడు పైనున్న ఏ గాంధారం గొంతుకలో ధ్వనించిందో కొడవలితో గడ్డికి బదులు వేలు కోసుకున్నాడు బాధతో అన్నమయ్య 'శ్రీహరీ' అని కేకవేశాడు. నెత్తురు చూసుకున్నాడు. తన రక్తంలో లీనమైన కర్తవ్యమేదో అతనికి జ్ఞాపకం వచ్చినట్టయింది.

**XIII.** **దీనిని తెలుగునకు అనువదించండి.** **1 × 6 = 6**

55. Speak kind and Sweet words. Have Satsang of Mahatmas. Eat moderately. Take care of your health. Cultivate fellow feeling and universal brother wood. Be on the alert. Speak little.

**XIV.** **క్రింది వానిలో ఒకదానిని గూర్చి రాయండి.** **1 × 9 = 9**

56. ఎవరు దొంగ నాటికలోని సామాజిక సందేశాన్ని విశ్లేషించండి?

57. ఎవరు దొంగ నాటికలో చౌదరిపాత్ర గురించి రాయండి!

58. మునసబుచేసిన పిర్యాదులను గురించి రాయండి.

**XV.** **క్రింది వానిలో ఒకదానిని గూర్చి రాయండి.** **1 × 9 = 9**

59. ప్రపంచశాంతి.

60. దేశాభివృద్ధిలో పరిశ్రమలపాత్ర.

61. సంఘంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలు.

****